RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 244
బుధవారం, ఆగస్టు 19, 2026, పేజీలు - 4 వెల : 2/-

అప్పు.. పగ.. రోగం
ఈ మూడు లేకుండా
గుడిసెలో
బతికినా చాలు
వాడే నిజమైన కోటీశ్వరుడు

# పార్టీ పదవుల నుంచి అవుట్

## మోదీ కేబినెట్ లో ఆ ఇద్దరికీ ఎంట్రీ..!!



న్యూఢిల్లీ : తెలంగాణ కేంద్రంగా బీజేపీ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. తాజాగా ప్రకటించిన బీజేపీ జాతీయ కమిటీలో తెలంగాణకు చోటు కల్పించలేదు. ఇప్పటి వరకు జాతీయ నాయకత్వంలో ఉన్న ఇద్దరి నీ తప్పించారు. దీని వెనుక పక్కా వ్యూహం ఉన్నట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో త్వరలో జరిగే మోదీ కేబినెట్ ప్రక్షాళనలో తెలంగాణ నుంచి ఇద్దరికి అవకాశం దక్కనున్నట్లు తెలుస్తోంది. దీంతో.. కేబినెట్ లో ఇన్.. అవుట్ పైన చర్చ మొదలైంది.బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కొత్త టీం లో కీలక మార్పులు జరిగాయి. ఏపీ నుంచి ఒక విధంగా ప్రాధాన్యత పెరిగింది. తెలంగాణకు అసలు ప్రాధాన్యత దక్కలేదు. బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణ రాష్ట్ర పార్టీకి ఝలక్ ఇచ్చిందనే చర్చ మొదలైంది. దేశంలోని దాదాపు 23 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన నేతలకు ఈ టీమ్ లో అవకాశం కల్పించగా.. దక్షిణాదిన ప్రాతినిధ్యం లభించని ఏకైక రాష్ట్రం తెలంగాణగా నిలిచింది. డీకే అరుణ స్థానంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరిని నియమించారు. అలాగే.. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడుగా ఉన్న కె.లక్ష్మణ్ స్థానంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు అమర్ పాల్ మౌర్యను నియమించారు. తెలంగాణను 'గేట్ వే ఆఫ్ సౌత్'గా భావిస్తున్న బీజేపీ కేంద్ర నాయకత్వం.. రాష్ట్రంలో ఎవరికీ చోటు కల్పించకపోవడం రాష్ట్ర పార్టీ నేతలకు అంతు చిక్కటం లేదు. బీజేపీ నాయకత్వ ఆలోచనల పైన ముఖ్య నేతలు తర్జన భర్జన పడుతున్నారు.ఇదే సమయంలో దక్షిణాది నుంచి కేరళం, తమిళనాడు, ఏపీ, కర్ణాటక రాష్ట్రాలకు అవకాశం ఇచ్చిన పార్టీ జాతీయ నాయకత్వం, తెలంగాణాకు ఒక్క పోస్టు కూడా ఇవ్వ కపోవడం నిరాశగా మారింది. రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం మా పార్టీ నాయకత్వం ఇటీవలే కొంత కఠినంగా వ్యవ హరించడం ఆరంభించింది. అయితే.. కేంద్ర మంత్రి వర్గంలో డీకేఅరుణకు చోటు కల్పించేందుకే ఆమెను పార్టీ జాతీయ ఉపా ధ్యక్షురాలి పదవి నుంచి తప్పించారనే ప్రచారం జోరుగా జరుగు తోంది. కాకపోతే, కేంద్ర మంత్రివర్గంలో కిషన్ రెడ్డి, బండి సం జయ్ ఇప్పటికే తెలంగాణకు ప్రాతినిధ్యం చెబుతున్నారు.

## బీసీల లెక్కలు తేల్చిన

# తొలి ప్రభుత్వం మాదే

### : సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు18: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న విగ్రహానికి ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చరిత్రను చెప్పుకోవడంలో మనం వెనుకబడ్డామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అక్రమ సంపాదనతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 2029లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు.తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ జరిగితే 117 సీట్లతో అధికారంలోకి వస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎం అయితే.. ఆయన కుమారుడు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారని గుర్తు చేశారు.

## హరీశ్‌రావు కాదు.. అబద్దాల రావు..

### మంత్రి పొంగులేటి సెటైర్లు



హైదరాబాద్, ఆగస్టు 18 : మాజీ మంత్రి హరీశ్‌రావుపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. హరీశ్‌రావు కాదు ఆయన అబద్దాల రావు అని ఎద్దేవా చేశారు. 22ఏ లో ఆయన కొండను తవ్వి ఎలుకను పట్టారని.. దాన్ని గొప్పగా చెప్పుకుం టున్నారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు (మంగళవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మంత్రి పొంగులేటి మాట్లాడారు. గతంలో సాఫ్ట్ కాపీ అప్‌లోడ్ చేయకపోవడం వల్ల తప్పు జరిగిందని తామే గుర్తించామని పేర్కొన్నారు.ఆ భూములను 22ఏ నుంచి తొలగిస్తాం..హరీశ్‌రావు ఎత్తు పెరగడం కాదని.. విమర్శలు చేసే ముందు బుర్ర కూడా ఉపయోగించాలని మంత్రి వ్యగ్యంగా మాట్లాడారు. ఎవరికీ అన్యాయం జరగనివబోమని అన్నారు. ప్రభుత్వ భూములు కాకపోతే కచ్చి తంగా వాటిని 22ఏ నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో మాదిరిగా తాము బుకాయించడం లేదని చెప్పారు. కేంద్రం, ఎన్నికల సంఘం, బీఆర్ఎస్ కలిసి ఓట్లను తొలగించే కుట్రను చేస్తున్నాయని.. వారి పప్పులు ఉడకనివ్వబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

## మీరు చేసిన తప్పులకి ప్రజలకు ఎందుకు శిక్ష..

# పొంగులేటిపై హరీశ్ ఫైర్

మల్కాజిగిరి, ఆగస్టు 18: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాటా ్లడుతూ.. రేవంత్ రెడ్డి తుగ్లక్ నిర్ణయాలతో రాష్ట్ర పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని వ్యాఖ్యానించారు. రాత్రికి రాత్రే కాలనీల్లో ప్రభుత్వం అమ్మిన భూములు, హెచ్ఎండీఏ అమ్మిన భూములను కూడా నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. 'మీరు చేసిన తప్పులకి ప్రజలకు ఎందుకు శిక్ష? పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు నా చేతిలోకి రావాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారులు తప్పు చేశారు.. సారీ అని పొంగులేటి చెప్తే సరిపోతుందా? ఇది 30% గవర్నమెంట్... ఏ పని కావాలన్నా 30% కమీషన్ అడుగుతున్నారు' అంటూ విరుచుకుపడ్డారు.రేవంత్ రెడ్డి ఇల్లు



నిషేధిత జాబితాలో ఉందని.. మరి సీఎం ఎక్కడ మీసేవకు వెళ్లి దరఖాస్తు చేసుకున్నారో చెప్పాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు రిజిస్టర్ ఆఫీస్ చుట్టూ.. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు. పొంగులేటి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిషేధిత భూములతో పాటు ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములను కాజేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. నిషేధిత జాబితాల నుంచి తొలగించిన భూముల లిస్ట్‌ను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి కలిసి కుట్ర చేస్తున్నారని.. తప్పు వారు చేసి అధికారులపై నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.' అధికారులూ జాగ్రత్త.. మీరు తప్పు చేస్తే రేపు మీరే బలవుతారు. మీ కమీషన్ల కోసం పెన్ను పోటుతో ప్రజల జీవితాలను బలి చేయొద్దు. రేపు ఎప్పుడు అసెంబ్లీ పెట్టినా నిషేధిత భూములపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నిలదీస్తుంది..
ప్రజలకు అండగా ఉంటుంది.

## ఆ భూములను లాక్కుంటే..

# చూస్తూ ఊరుకోం..

### రేవంత్ సర్కార్‌కు కవిత వార్నింగ్



హైదరాబాద్, ఆగస్టు 18 : తాము అధికారంలోకి వస్తే 'భూలక్ష్మి' పేరుతో పేదలకు భూమి పంపిణీ చేస్తామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. పేదల భూములను రేవంత్‌రెడ్డి సర్కార్ లా క్కుంటే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరిం చారు. ఈరోజు (మంగళవారం ) హైదరా బాద ్‌లోని బంజారాహిల్స్ టీఆర్ఎస్ కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పినా.. ఆచరణలో మాత్రం సామాజిక న్యాయం ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు.విజయశాంతి లాంటి ఉద్యమకారులను పక్కన పెట్టి.. మంత్రి పదవి ఇవ్వకుండా ఎమ్మెల్సీ పదవితో సరిపెట్టారని కవిత పేర్కొన్నారు. ప్రభుత్వం నియమించిన అడ్వైజర్ల జీతాల విషయంలోనే సామాజిక న్యాయం ఎందుకు కనిపించట్లేదని నిలదీశారు. రేవంత్‌రెడ్డి చెప్పేది సామాజిక న్యాయం.. కానీ ఆచరణలో మాత్రం ఆటవికా న్యాయమా..? అని ప్రశ్నించారు. అప్పర్ క్లాస్ మాట్లాడితే ఓ రకమైన చర్యలు.. కురిపించారు.

# ప్రజల ఆస్తి హక్కులకు పూర్తి రక్షణ కల్పిస్తాం

### : సీఎం రేవంత్

హైదరాబాద్, ఆగస్టు 18: ప్రజల ఆస్తి హక్కులకు పూర్తి రక్షణ కల్పిస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో 22- ఏ నిషేధిత భూములపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. 22-ఏ జాబితాలో ఉన్న ప్రైవేటు భూములపై 2 రోజుల్లో విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. ప్రైవేటు భూమి అని తేలితే వెంటనే రిజిస్ట్రేషన్ చేస్తామని ప్రకటించారు.జిల్లాల వారీగా 22-ఏ భూములపై సమగ్ర పరిశీలన చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. తప్పులు లేని తుది జాబితా రూపొందించాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు భూముల్లో ఒక్క అంగుళానికి కూడా ఇబ్బంది రానివ్వమని అన్నారు. భూ హక్కుల విషయంలో ప్రజలు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.భూముల విషయంలో



దళారులు, మధ్యవర్తులను ఆశ్రయించొద్దని ప్రజలకు సూచించారు. పుకార్లు, కట్టుకథలను నమ్మొద్దని ప్రజలకు స్పష్టం చేశారు. అనంతరం 22-ఏ భూముల జాబితాపై జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుపై

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం..

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు 34 శా తం, పట్టణ ప్రాంతాలలో 33.1 శాతం రిజర్వే షన్లు కల్పిం చాలని ఏపీ కేబినెట్ భేటీలో నిర్ణయించారు. అలాగే మేయర్లకు ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ మంగళవారం జరిగింది. ఈ భేటీలో 55కి పైగా అంశాలపై చర్చించిన మంత్రివర్గం.. పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఆర్థిక సంఘం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 16 వేల 500 కోట్ల రూపాయలు నిధులు రావాల్సి ఉంది. ఈ నిధులు మురిగిపోకుండా



ఉండాలంటే స్థానిక సంస్థలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ నెలలోగా ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. అలాగే మేయర్‌ను ప్రజలే నేరుగా ఎన్నుకునేలా ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. వీటితో పాటుగా కర్నూలులో అగస్త్య గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టును కేబినెట్ ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలో అక్షత్ గ్రీన్ టెక్ సోలార్ సెల్, మాడ్యూల్ ప్లాంటుతో పాటు డేటా సెంటర్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటితో పాటుగా కాకినాడ, సూర్యలంక, తిరుపతి, కేశరపల్లిలో స్టార్ హోటల్స్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు.గ్రీన్ కార్డు ఉన్నా వీడని కష్టాలు.. 27 ఏళ్లుగా అమెరికాలో ఉం టున్న తెలుగు సంతతి మహిళ నిర్బంధంవాడపల్లి ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

## భారత్ ఎన్నికల విధానంపై ట్రంప్ ప్రశంసలు..

### అమెరికాలోనూ తప్పనిసరి ఓటర్ ఐడీకి పట్టు..



అమెరికా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్ ఎన్నికల విధానాన్ని ప్రస్తావి ంచారు. అమెరికాలో ఓటర్ల గుర్తింపు నిబం ధనలను కఠి నతరం చేయాలని కోరుతూ, భార త్‌లో అమ లవుతున్న ఓటర్ గుర్తింపు విధానాన్ని ఉదా హరణగా చూపించారు. అమెరికా ఎన్నికల్లో ఓటర్ గుర్తింపు కార్డు, పౌరసత్వ ధ్రువీకరణను తప్పనిసరి చేసే 'సేవ్ అమెరికా చట్టం'ను ఆమోదించాలని ఆయన మరోసారి పిలుపునిచ్చారు భారత్ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఇటీవల అమెరికా ఎన్నికల విధానంపై తమను ప్రశ్నించారని ట్రంప్ తెలిపారు. చెల్లుబాటు అయ్యే ఫొటో గుర్తింపు పత్రం లేకుండా అమెరికాలో ఎన్నికలు ఎలా నిర్వహిస్తున్నారని జ్ఞానేశ్ కుమార్ అడిగినట్లు ట్రంప్ పేర్కొన్నారు. భారత్‌లో జరిగిన గత సార్వత్రిక ఎన్నికల్లో సుమారు 64.6 కోట్ల మంది ఓటర్లు పాల్గొన్నారని ట్రంప్ పేర్కొన్నారు. వారిలో ఒక శాతం కంటే తక్కువ మంది మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారని, ప్రతి ఓటరుకూ చెల్లుబాటు అయ్యే ఫొటో గుర్తింపు పత్రం అవస రమైందని ఆయన అన్నారు. ఈ విధానాన్ని అమెరికాలోనూ అమలు చేయాల్సిన అవసరం ఉం దని ట్రంప్ అభిప్రాయపడ్డారు అమెరికాలో ఎన్నికల నమోదుకు పౌరసత్వ ధ్రువీకరణ, ఎన్నికల్లో ఓటు వేసేం దుకు దేశవ్యాప్తంగా గుర్తింపు పత్రం తప్పనిసరి చేయడం,ఉన్నాయి .

# లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో వల్లూరు గ్రామంలో మెగా హెల్త్ క్యాంపు

**- సుమారు 200 మందికి వైద్య పరీక్షలు -- ఉచిత మందుల పంపిణీ**





**చేగుంట (నార్సింగ్)ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్**

నార్సింగ్ మండలం వల్లూరు గ్రామంలో మంగళవారం రోజున వల్లూరు గ్రామపంచాయతీ వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో, మల్లారెడ్డి హాస్పిటల్,సూరారం సౌజన్యంతో మెగా ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు.మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యులు డా. శ్రీనిధి, ఆప్తమాలజిస్ట్ శిరీష, డా. ఉమారాణి, మార్కెటింగ్ మేనేజర్ పవన్ తదితరుల సహకారంతో, డిస్ట్రిక్ట్ హెల్త్ క్యాంప్స్ చైర్మన్ స్వర్గం సిద్దిరాములు పర్యవేక్షణలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 200 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు, నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ, ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట అధ్యక్షులు రాజనకు రాంచంద్రం, కార్యదర్శి నాగరాజు, అనిల్ కుమార్, డిస్ట్రిక్ట్ హెల్త్ సెక్రటరీ సుకెందర్, వల్లూరు గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్, ఉప సర్పంచ్ రేఖ మధు, సభ్యులు శేఖర్, పంచాయతీ సెక్రటరీ ముత్యం, డీసీ మెంబర్స్ మంచికట్ల శ్రీనివాస్, దాసోజీ బ్రహ్మం, జెసి మనోహర్, సభ్యులు శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు"లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్‌తో పాటు ఇతర కార్పొరేట్ హాస్పిటళ్ల సహకారంతో 50 హెల్త్ క్యాంపులు నిర్వహించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మా వంతు సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం" అని తెలిపారు.అదే విధంగా అందరూ హెల్త్ భీమా పాలసీ చేసుకొవాలని, అప్పు చేయకుండా ఆధునిక వైద్యం చేసుకోవాలని కోరారు.హెల్త్ క్యాంపు విజయవంతానికి సహకరించిన మల్లారెడ్డి హాస్పిటల్ వైద్య బృందానికి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మరియు సభ్యులకు, వల్లూరు గ్రామపంచాయతీ పాలకవర్గానికి, గ్రామ ప్రజలకు మీడియా మిత్రులకు స్వర్గం సిద్దిరాములు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి ఘనంగా నిర్వహణ



**చేగుంట ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం వడియారం గ్రామంలో దేశ స్వాతంత్ర్య ఉద్యమ నాయకుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ నేతాజీ దేశభక్తి, త్యాగం, నాయకత్వం నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా సైన్యం నిర్మించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ తో పాటు, చేగుంట ఏఎంసీ డైరెక్టర్ స్టాలిన్ నరసింహులు, వడియారం గ్రామ యువకులు ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్న శివనూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న మహారాజ్ జయంతి వేడుకలు



**చేగుంట ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామంలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని పాపన్న మహారాజ్ కి సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు, చేశారు.స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ త్యాగాలను స్మరించుకున్నామని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌడ సంఘ నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు యువజన సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

# చేగుంట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 380వ జయంతి ఘనంగా




**చేగుంట ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండల కేంద్రంలో తెలంగాణ చరిత్రలో స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజా పాలకుడిగా గుర్తింపు పొందిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 380వ జయంతి వేడుకలను చేగుంట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘ సభ్యులు, యువకులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు పాపన్న మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశభక్తి గీతాలు, నినాదాలతో ప్రాంగణం మారుమోగింది.వక్తలు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్వాతంత్ర్యం కోసం, ప్రజల హక్కుల కోసం,



సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రజలందరినీ కలుపుకుని పరిపాలన చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన త్యాగాలు, ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమ ని పేర్కొన్నారు."సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన బాటలో నడుద్దాం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ సమాజ సేవలో ముందుండాలని, పాపన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చేగుంట మండలంలోని వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు, యువజన సంఘ సభ్యులు, పాల్గొని జయంతిని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ డ్యూటీనా.. సొంత హాస్పిటల్‌లో సేవలా?

**- చిన్నపిల్లల వైద్యుడి వ్యవహారంపై ప్రశ్నలు.. పుష్ప హాస్పిటల్‌లోనే ఎక్కువ సమయం?**




**మెదక్,ఆగస్టు,18,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)**

ప్రభుత్వ ఆస్పత్రిలో చిన్నపిల్లల వైద్యుడిగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తికే పుష్ప హాస్పిటల్‌కు యాజమాన్య సంబంధం ఉందని, అక్కడ కూడా వైద్యం అందిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహించే సమయంలోనే సొంత ప్రైవేట్ హాస్పిటల్‌లోనూ వైద్యం ఎలా అందిస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పుష్ప హాస్పిటల్ వద్ద తరచూ పేషెంట్లు కనిపిస్తుండటంతో.. ప్రభుత్వ ఆస్పత్రి కంటే సొంత హాస్పిటల్‌లోనే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వ ఆస్పత్రి డ్యూటీ, మరోవైపు ప్రైవేట్ హాస్పిటల్‌లో వైద్యం---రెండు చోట్ల విధులు ఎలా సాధ్యమవుతున్నాయన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఈ ఆరోపణలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు విచారణ జరిపి, డాక్టర్ డ్యూటీ సమయాలు, హాజరు రికార్డులు, ప్రైవేట్ ప్రాక్టీస్‌కు సంబంధించిన నిబంధనలు పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

# జీవో 97ను వెంటనే రద్దు చేయాలి పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా

**చేగుంట ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్**

జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేగుంట మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు మంగళవారం ధర్నా నిర్వహించారు.పాలిటెక్నిక్ కళాశాలలను 'శక్తి' శాఖలో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేక గుర్తింపు, ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించడంలో పాలిటెక్నిక్ విద్య కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీలు వేర్వేరు లక్ష్యాలు, విద్యా ప్రమాణాలతో పనిచేస్తున్నాయని, వాటిని ఒకే శాఖ పరిధిలోకి తీసుకురావడం వల్ల పాలిటెక్నిక్



విద్య ఉనికి, ప్రత్యేకత కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే జీవో 97ను రద్దు చేసి పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ ధర్నాలో కళాశాల విద్యార్థులు, లెక్చర్లు, విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంతల రోడ్డే కృష్ణ మృతికి కారణం!

**ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంపై మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి ఆగ్రహం**

**పాపన్నపేట,ఆగస్టు,18, మెదక్ టుడే న్యూస్:**

యూసుపేట శివారులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాపన్నపేట గ్రామపంచాయతీ కారోబార్ ఆకుల కృష్ణ కుటుంబాన్ని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి పరామర్శించారు. రోడ్డు గుంతల కారణంగానే కృష్ణ ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు.మెదక్--పాపన్నపేట ప్రధాన రహదారి పలుచోట్ల గుంతలమయంగా మారినా ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.కృష్ణ మృతికి ప్రభుత్వం బాధ్యత వహించి, ఆయన భార్యకు పంచాయతీరాజ్ లేదా ఆర్‌అండ్‌బీ శాఖలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోతేదార్ మల్లన్న, మహిపాల్, కిషన్ రెడ్డి, సుంకరి కృష్ణ, కుమ్మరి పోచయ్య, బి.కొండ రాములు, బాల్‌రాజ్, రంగంపేట శీను, టప్ప రాములు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ మెట్రో ఫేజ్--2కు అనుమతులపై చర్చ..

**హైదరాబాద్** మెట్రో ఫేజ్--2కు సంబంధించిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే మెట్రో ప్రాజెక్టుకు అవసరమైన ఎన్‌సీఓలను త్వరగా జారీ చేయాలని పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు సచివాలయంలో కేంద్ర, రాష్ట్ర శాఖల అధికారులతో జయేష్ రంజన్ సమన్వయ సమావేశం నిర్వహించారు. జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హెచ్ఎమ్ఆర్ఎల్ ఎండీ, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.కేంద్ర అనుమతుల కోసం డీపీఐఐటీ నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ ప్రక్రియలో భాగంగా ఈ సమావేశం నిర్వహించారు. ఫేజ్--2లో భాగంగా 7 కారిడార్ల ద్వారా మొత్తం 122.9 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరించేందుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ఇందుకు సంబంధించిన భూసేకరణ, రైల్వే క్రాసింగ్‌లు, మూసీ నది దాటే ప్రాంతాలు, గ్యాస్ పైప్‌లైన్లు, విమానాశ్రయ పరిధిలో నిర్మాణ అనుమతులపై సమావేశంలో చర్చ జరిగింది. ప్రతిపాదిత కారిడార్లకు అన్ని శాఖలు త్వరితగతిన ఎన్‌సీఓలు జారీ చేయాలని సర్ఫరాజ్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు. ఫేజ్--2 పనులు ముందుకు సాగితే హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థ మరింత విస్తరించి, నగరంలో ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడే అవకాశం ఉంది.

# అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**- రూ.75 కోట్ల అభివృద్ధి పనులపై నియోజకవర్గస్థాయి సమీక్ష**

**- సెప్టెంబర్‌లో పోచారం, లకడారం సబ్‌స్టేషన్ల ప్రారంభం**





**పటాన్‌చెరు, ఆగస్టు 18:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ప్రజలకు ఇచ్చిన హామీలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని సహించేది లేదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీల పరిధిలో కొనసాగుతున్న సుమారు రూ. 75 కోట్ల అభివృద్ధి పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. కాంట్రాక్టర్లపై చర్యలు: టెండర్లు పూర్తయినా పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి, వారి స్థానంలో కొత్తవారికి బాధ్యతలు అప్పగించాలని స్పష్టం చేశారు. పారిశుధ్యం ฿ వీధిదీపాలు: అమీన్‌పూర్, పటాన్‌చెరు సర్కిళ్లలో చెత్త సేకరణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నిర్లక్ష్యం వహిస్తున్న రాంకీ సంస్థపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని కాలనీల్లో వీధిదీపాలు వెలిగేలా చూడాలన్నారు. మౌలిక వసతులు: కొత్త కాలనీల్లో తాగునీరు, రోడ్లు, యూజీడీ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, లో-వోల్టేజీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. పోచారం, లకడారం సబ్‌స్టేషన్లను సెప్టెంబర్‌లో ప్రారంభిస్తామని వెల్లడించారు. విద్య ฿ సంక్షేమం: అర్బన్ రీజియన్ పాఠశాలల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, అర్హులైన వారందరికీ 'చేయూత' పింఛన్లు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు జనార్ధన్, కుమార్ గౌడ్, ప్రమీల, సుష్మ, సుమలత, డిప్యూటీ కమిషనర్లు, ప్రదీప్ కుమార్, జ్యోతి రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు మరియు వివిధ శాఖల ఇంజనీరింగ్ పాల్గొన్నారు.

# జీఓ 97 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పాలిటెక్నిక్ విద్యార్థినుల భారీ ర్యాలీ



**పెబ్బేరు ఆగస్టు18(డీప్ పల్స్):** సాంకేతిక విద్యా వ్యవస్థను యథావిధిగా కొనసాగించాలని, జీఓ నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెబ్బేరు మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ సుభాష్ చౌరస్తా వరకు సాగింది. అక్కడ ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సాంకేతిక విద్యను బలోపేతం చేయాలని, ప్రభుత్వ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న ఎస్సై వెంకటేష్ గౌడ్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్త కంప్యూటర్ల ప్రారంభం

**- డిజిటల్ విద్యకు శ్రీకారం**



**పెబ్బేరు ఆగస్టు18(డీప్ పల్స్) :** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించేందుకు ప్రభుత్వం నిధులతో కొత్తగా ఏర్పాటు చేసిన కంప్యూటర్లను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ్రతి నర్సింహగౌడ్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అని అన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సాంకేతిక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. కొత్తగా ఏర్పాటైన కంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థులు ఐటీ, కోడింగ్, ఆన్‌లైన్ విద్య వంటి అంశాల్లో నైపుణ్యాలు పెంచుకోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక పరిజ్ఞానంలోనూ రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్త కంప్యూటర్లను చూసి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రతి మంగళ, శుక్రవారం 'డ్రై డే' నిర్వహించాలి - డాక్టర్ వంశీకృష్ణ

**పెబ్బేరు, ఆగస్టు 18(డీప్ పల్స్) :** వ్యాధులు ప్రబలకుండా ప్రతి మంగళవారం మరియు ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమం నిర్వహించాలని జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో డ్రై డే కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫిష్ పాండ్ ను పరిశీలించారు. త్వరలో పాండ్ ను శుభ్రం చేయించి అందులో గంబూసియా చేప లేదా మస్కిటో ఫిష్ ను వదలాలని సూచించారు. దోమల నివారణకు ఉపయోగపడే ఈ చేప లార్వా దశలోనే దోమలను నాశనం చేస్తుందని, దీనితో మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. వానాకాలంలో జ్వరాలు రావడానికి వైరస్, బ్యాక్టీరియా, ఈగలు, దోమలు, కీటకాలు కారణమవుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా, మెదడువాపు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంట్లో వాటర్ ట్యాంకులు, సంపులు, కుండలు, ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా ప్రతి 2-3 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ఓంప్రకాష్, మండల ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, జిల్లా ఏఎల్ఓ గంధం రాజు, గోపాల్ రెడ్డి, లక్ష్మణ్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అపరమేధావి డా.జి. దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.

**ఖమ్మం/ఆగస్ట్18/**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లో మంగళవారం నాడు అపర మేధావి డా. దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అపరమేధావి డా. దివ్యమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్యమూర్తి మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ గొప్పతనాన్ని తెలియజేశారు, బహుజన ధీరత్వానికి ప్రతీక పాపన్న గౌడ్ అని, పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన వ్యక్తి అని, ప్రజలందరినీ సమానత్వం చేయడం కోసం పోరాటం చేసిన వ్యక్తి అని, కుల మత వివక్షతలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ సమ సమాజ స్థాపనకు బాటలు వేశారని ,నేటి సమాజం సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలను నెరవేర్చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమానుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, కందర బోయిన భాను, రామకృష్ణ గౌడ్, మైసా ఉపేందర్, భారతమ్మ, నీలమ్మ, శోభ, రోహిత్, పాల్గొన్నారు.

# భిన్న దృక్కోణాల ద్వారా మానసిక సవాళ్లను పరిష్కరించాలి

**గీతం సదస్సులో అభిప్రాయపడ్డ సైకాలజీ నిపుణులు**





**పటాన్ చెరు , ఆగస్టు 18:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
మానసిక పరిశోధన యొక్క విస్తరిస్తున్న పరిధిని, సంక్లిష్టమైన మానవ, సామాజిక సవాళ్లను అంతర్-విభాగ దృక్కోణాల ద్వారా పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉందని మానసిక శాస్త్ర నిపుణులు అభిప్రాయపడ్డారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో 'అనిశ్చితి కాలంలో మనస్తత్వ శాస్త్రం: అంతర్-విషయ దృక్పథం, ఆవిష్కరణ, ప్రభావం' అనే అంశంపై రెండు రోజుల సదస్సును 17-18 తేదీలలో నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని అప్లైడ్ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సు హైబ్రిడ్ పద్ధతిలో జరిగింది. ఇందులో మనస్తత్వశాస్త్రం, దాని అనుబంధ విభాగాలకు చెందిన పరిశోధకులు, విద్యావేత్తలు, నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనిశ్చితి అనేది వ్యక్తిగత జీవితాలు, కార్యాలయాలు, విద్య, ఆరోగ్యం, సాంకేతికత, సమాజాన్ని అంతకంతకూ ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో, వేగంగా మారుతున్న ఈ వాస్తవాలను మనస్తత్వ శాస్త్రం ఎలా స్పందించగలదో పరిశీలించడానికి సైకాన్ '26 ప్రయత్నించింది. ఈ సదస్సు సమకాలీన మనస్తత్వ శాస్త్ర పరిశోధన, బోధన, ఆచరణపై విభిన్న దృక్కోణాలను ఒకచోట చేర్చి, అంతర్-విభాగ సంభాషణకు ఒక వేదికను కల్పించింది. ఈ సదస్సులో క్లినికల్ సైకాలజీ, సైకోఅనాలిసిస్, సైకోఅనలిటిక్ సైకోథెరపీ, ఆర్గనైజేషనల్ సైకాలజీ, ఎడ్యుకేషనల్ సైకాలజీ, సోషల్ సైకాలజీ, లీగల్-ఫోరెన్సిక్ సైకాలజీ, కాగ్నిటివ్-ఎక్స్‌పెరిమెంటల్ సైకాలజీ, ఎన్విరాన్ మెంటల్ సైకాలజీ, హెల్త్ సైకాలజీ, టెక్నాలజీ-ఏఐ వంటి అనేక రంగాలకు సంబంధించిన పరిశోధన పత్రాలను సమర్పించారు. బెర్లిన్ లోని మాక్స్ ప్లాంక్ ఇన్ స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్ మెంటుకు చెందిన సెంటర్ ఫర్ అడాప్టివ్ బిహేవియర్ అండ్ కాగ్నిషన్ (ఏబీసీ) డైరెక్టర్ డాక్టర్ గెర్డ్ గిగెరెంజర్ కీలకోపన్యాసం చేశారు. ఆయన భాగస్వామ్యం ఈ సదస్సుకు ఒక అంతర్జాతీయ దృక్కోణాన్ని తీసుకొచ్చింది. అనిశ్చిత వాతావరణంలో మనస్తత్వ శాస్త్రం, నిర్ణయాలు తీసుకోవడం, మానవ ప్రవర్తనపై చర్చలకు నాంది పలికింది. ఈ సదస్సులో మనస్తత్వ శాస్త్రం, దాని అనుబంధ రంగాలలోని విభిన్న విభాగాలకు చెందిన ప్రముఖ వక్తలు కూడా పాల్గొన్నారు. వారిలో కోల్ కతాలోని ప్రదీప్ సెంటర్ ఫర్ ఆటిజం మేనేజ్ మెంట్ డైరెక్టర్, సైకాలజిస్ట్ డాక్టర్ మల్లికా బెనర్జీ; కలకత్త విశ్వవిద్యాలయం, సైకాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ అనిందితా చౌధురి; ముంబై విశ్వవిద్యాలయం, అనువర్తిత మనస్తత్వశాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ వివేక్ బెల్హేకర్; క్లినికల్ సైకాలజిస్ట్, ఇన్నర్ హొరైజన్స్ వ్యవస్థాపకురాలు సుజాత అమేయ తదితరులు మనస్తత్వ శాస్త్రంలోని సమకాలీన ప్రశ్నలతో మమేకమయ్యేలా పండితోపన్యాసాలు, చర్చల ద్వారా ఇందులో పాల్గొన్న వారికి తోడ్పడ్డారు. సైకాన్ '26 విద్యార్థులకు, పరిశోధకులకు వారి పరిశోధనలను ప్రదర్శించడానికి, సుప్రసిద్ధ పండితులు, నిపుణులతో సంభాషించడానికి, సాంప్రదాయ విజ్ఞాన శాస్త్ర పరిధులను దాటిన దృక్కోణాలతో మమేకమవ్వడానికి అవకాశాలను కల్పించింది. విద్యా, వృత్తి, సాంకేతిక, సామాజిక సందర్భాలలో తలెత్తుతున్న సవాళ్లు, ఆవిష్కరణలో మానసిక శాస్త్ర పరిజ్ఞానాన్ని అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను ఈ సదస్సు ప్రత్యేకంగా ప్రస్తావించింది. అప్లైడ్ సైకాలజీ విభాగ అధ్యాపకుల సహకారంతో డాక్టర్ రానితా బసు, డాక్టర్ శ్రీస్నిగ్ధ దిట్టకవి ఈ సదస్సును నిర్వహించారు. వారి సమిష్టి కృషి సైకాన్ '26 విజయవంతమైన నిర్వహణకు, ఈ విజ్ఞాన శాస్త్రంలో అర్థవంతమైన, విద్యాపరమైన చర్చలకు ఒక వేదికను అందించింది.

# రామచంద్రపురంలో దారుణం: చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మార్పీఎస్, ఎమ్ఎంఎస్ నాయకులు**

**- బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం: వీఎస్ రాజు మాదిగ, పెద్ద గీత**



**రామచంద్రపురం, ఆగస్టు 18: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పట్టణంలోని మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఇటీవల చోటుచేసుకున్న అమానుష ఘటనపై ఎమ్మార్పీఎస్, ఎమ్ఎంఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ వీఎస్ రాజు మాదిగ, ఎమ్ఎంఎస్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు పెద్ద గీత ఆధ్వర్యంలో నాయకుల బృందం గురువారం ఆలయాన్ని సందర్శించి ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. అనంతరం స్థానికులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తాము ఘటనా స్థలాన్ని పరిశీలించామని, తదుపరి వివరాల కోసం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించినట్లు తెలిపారు. పవిత్రమైన ఆలయంలో విధులు నిర్వహిస్తూ, తన మనవరాలి వయసున్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గానికి చెందిన అమాయక చిన్నారిపై పూజారి లైంగిక దాడికి పాల్పడటం అత్యంత నీచమైన, అమానుష చర్య అని వారు తీవ్రంగా ఖండించారు. నిందితుడిపై చట్టప్రకారం అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని, బాధిత బాలికకు తగిన న్యాయం జరిగే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. సమాజం తల దించుకునే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధి కారులు బాధ్యులపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, ప్రవీణ్, రమే ష్, బందేల రవికుమార్, కృష్ణ, యేసయ్యలతో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఘనంగా జయంతి

**మూడు చింతలపల్లి,(ఆగస్టు 18) :-**
మూడు చింతలపల్లి మున్సిపల్ చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని మూడు చింతలపల్లి స్థానిక కౌన్సిలర్ ర్యాకల నీరజ్ గౌడ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ జాము రవి, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండ్లపల్లి మల్లేష్ గౌడ్ హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు చైర్మన్ జామురవి,



నీరజ్ గౌడ్ లు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక సమానత్వం,అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోనీ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీఓ 97 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పాలిటెక్నిక్ విద్యార్థినుల భారీ ర్యాలీ



**పెబ్బేరు ఆగస్టు18 :** సాంకేతిక విద్యా వ్యవస్థను యథావిధిగా కొనసాగించాలని, జీఓ నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెబ్బేరు మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు.కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ సుభాష్ చౌరస్తా వరకు సాగింది. అక్కడ ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సాంకేతిక విద్యను బలోపేతం చేయాలని, ప్రభుత్వ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.సమాచారం అందుకున్న ఎస్సై వెంకటేష్ గౌడ్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమల మహా పాదయాత్ర బృందాన్ని సత్కరించిన మాజీ కౌన్సిలర్ సదువు మల్లేష్

**- భక్తులందరికీ కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్ష**





**అమీన్ పూర్, ఆగస్టు 18:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పటాన్‌చెరు పట్టణం నుండి తిరుమల తిరుపతి దేవస్థానానికి గురుస్వామి సీసల రాజు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో చేపట్టిన మహా పాదయాత్ర విజయవంతంగా రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా షాద్‌నగర్ పట్టణానికి చేరుకున్న పాదయాత్ర బృందాన్ని మాజీ కౌన్సిలర్ సదువు మల్లేష్ ఘనంగా స్వాగతించారు. అనంతరం గురుస్వామి సీసల రాజుతో పాటు పాదయాత్రలో పాల్గొంటున్న భక్తులందరినీ శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సదువు మల్లేష్ మాట్లాడుతూ... కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల వేంకటేశ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. పటాన్‌చెరు నుండి తిరుపతి వరకు భక్తులు చేపట్టిన ఈ మహా పాదయాత్ర ఎలాంటి విఘ్నాలు లేకుండా, దిగ్విజయంగా పూర్తి కావాలని శ్రీవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఎండనక, వాననక ఎంతో నిష్ఠతో కాలినడకన బయలుదేరిన భక్తులకు మార్గమధ్యంలో ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా ఆ ఏడుకొండల స్వామి కృప తోడుండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు, భక్తులు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్త కంప్యూటర్ల ప్రారంభం

**- డిజిటల్ విద్యకు శ్రీకారం**



**పెబ్బేరు ఆగస్టు18 :** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించేందుకు ప్రభుత్వం నిధులతో కొత్తగా ఏర్పాటు చేసిన కంప్యూటర్లను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ్రతి నర్సింహగౌడ్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అని అన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సాంకేతిక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. కొత్తగా ఏర్పాటైన కంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థులు ఐటీ, కోడింగ్, ఆన్‌లైన్ విద్య వంటి అంశాల్లో నైపుణ్యాలు పెంచుకోవచ్చని పేర్కొన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక పరిజ్ఞానంలోనూ రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్త కంప్యూటర్లను చూసి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## భిన్న దృక్కోణాల ద్వారా మానసిక సవాళ్లను పరిష్కరించాలి

**గీతం సదస్సులో అభిప్రాయపడ్డ సైకాలజీ నిపుణులు**





**పటాన్ చెరు , ఆగస్టు 18:**
మానసిక పరిశోధన యొక్క విస్తరిస్తున్న పరిధిని, సంక్లిష్టమైన మానవ, సామాజిక సవాళ్లను అంతర్-విభాగ దృక్కోణాల ద్వారా పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉందని మానసిక శాస్త్ర నిపుణులు అభిప్రాయపడ్డారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో 'అనిశ్చితి కాలంలో మనస్తత్వ శాస్త్రం: అంతర్-విషయ దృక్పథం, ఆవిష్కరణ, ప్రభావం' అనే అంశంపై రెండు రోజుల సదస్సును 17-18 తేదీలలో నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని అప్లైడ్ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సు హైబ్రిడ్ పద్ధతిలో జరిగింది. ఇందులో మనస్తత్వశాస్త్రం, దాని అనుబంధ విభాగాలకు చెందిన పరిశోధకులు, విద్యావేత్తలు, నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు.అనిశ్చితి అనేది వ్యక్తిగత జీవితాలు, కార్యాలయాలు, విద్య, ఆరోగ్యం, సాంకేతికత, సమాజాన్ని అంతకంతకూ ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో, వేగంగా మారుతున్న ఈ వాస్తవాలను మనస్తత్వ శాస్త్రం ఎలా స్పందించగలదో పరిశీలించడానికి సైకాన్ '26 ప్రయత్నించింది. ఈ సదస్సు సమకాలీన మనస్తత్వ శాస్త్ర పరిశోధన, బోధన, ఆచరణపై విభిన్న దృక్కోణాలను ఒకచోట చేర్చి, అంతర్-విభాగ సంభాషణకు ఒక వేదికను కల్పించింది. ఈ సదస్సులో క్లినికల్ సైకాలజీ, సైకోఅనాలిసిస్, సైకోఅనలిటిక్ సైకోథెరపీ, ఆర్గనైజేషనల్ సైకాలజీ, ఎడ్యుకేషనల్ సైకాలజీ, సోషల్ సైకాలజీ, లీగల్-ఫోరెన్సిక్ సైకాలజీ, కాగ్నిటివ్-ఎక్స్‌పెరిమెంటల్ సైకాలజీ, ఎన్విరాన్ మెంటల్ సైకాలజీ, హెల్త్ సైకాలజీ, టెక్నాలజీ-ఏఐ వంటి అనేక రంగాలకు సంబంధించిన పరిశోధన పత్రాలను సమర్పించారు.బెర్లిన్ లోని మాక్స్ ప్లాంక్ ఇన్ స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్ మెంటుకు చెందిన సెంటర్ ఫర్ అడాప్టివ్ బిహేవియర్ అండ్ కాగ్నిషన్ (ఏబీసీ) డైరెక్టర్ డాక్టర్ గెర్డ్ గిగెరెంజర్ కీలకోపన్యాసం చేశారు. ఆయన భాగస్వామ్యం ఈ సదస్సుకు ఒక అంతర్జాతీయ దృక్కోణాన్ని తీసుకొచ్చింది. అనిశ్చిత వాతావరణంలో మనస్తత్వ శాస్త్రం, నిర్ణయాలు తీసుకోవడం, మానవ ప్రవర్తనపై చర్చలకు నాంది పలికింది.ఈ సదస్సులో మనస్తత్వ శాస్త్రం, దాని అనుబంధ రంగాలలోని విభిన్న విభాగాలకు చెందిన ప్రముఖ వక్తలు కూడా పాల్గొన్నారు. వారిలో కోల్ కతాలోని ప్రదీప్ సెంటర్ ఫర్ ఆటిజం మేనేజ్ మెంట్ డైరెక్టర్, సైకాలజిస్ట్ డాక్టర్ మల్లికా బెనర్జీ; కలకత్త విశ్వవిద్యాలయం, సైకాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ అనిందితా చౌధురి; ముంబై విశ్వవిద్యాలయం, అనువర్తిత మనస్తత్వశాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ వివేక్ బెల్హేకర్; క్లినికల్ సైకాలజిస్ట్, ఇన్నర్ హొరైజన్స్ వ్యవస్థాపకురాలు సుజాత అమేయ తదితరులు మనస్తత్వ శాస్త్రంలోని సమకాలీన ప్రశ్నలతో మమేకమయ్యేలా పండితోపన్యాసాలు, చర్చల ద్వారా ఇందులో పాల్గొన్న వారికి తోడ్పడ్డారు. సైకాన్ '26 విద్యార్థులకు, పరిశోధకులకు వారి పరిశోధనలను ప్రదర్శించడానికి, సుప్రసిద్ధ పండితులు, నిపుణులతో సంభాషించడానికి, సాంప్రదాయ విజ్ఞాన శాస్త్ర పరిధులను దాటిన దృక్కోణాలతో మమేకమవ్వడానికి అవకాశాలను కల్పించింది. విద్యా, వృత్తి, సాంకేతిక, సామాజిక సందర్భాలలో తలెత్తుతున్న సవాళ్లు, ఆవిష్కరణలో మానసిక శాస్త్ర పరిజ్ఞానాన్ని అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను ఈ సదస్సు ప్రత్యేకంగా ప్రస్తావించింది. అప్లైడ్ సైకాలజీ విభాగ అధ్యాపకుల సహకారంతో డాక్టర్ రానితా బసు, డాక్టర్ శ్రీస్నిగ్ధ దిట్టకవి ఈ సదస్సును నిర్వహించారు. వారి సమిష్టి కృషి సైకాన్ '26 విజయవంతమైన నిర్వహణకు, ఈ విజ్ఞాన శాస్త్రంలో అర్థవంతమైన, విద్యాపరమైన చర్చలకు ఒక వేదికను అందించింది.

## ప్రతి మంగళ, శుక్రవారం 'డ్రై డే' నిర్వహించాలి - డాక్టర్ వంశీకృష్ణ

**పెబ్బేరు, ఆగస్టు 18 :** వ్యాధులు ప్రబలకుండా ప్రతి మంగళవారం మరియు ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమం నిర్వహించాలని జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో డ్రై డే కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫిష్ పాండ్ ను పరిశీలించారు. త్వరలో పాండ్ ను శుభ్రం చేయించి అందులో గంబూసియా చేప లేదా మస్కిటో ఫిష్ ను వదలాలని సూచించారు. దోమల నివారణకు ఉపయోగపడే ఈ చేప లార్వా దశలోనే దోమలను నాశనం చేస్తుందని, దీనితో మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. వానాకాలంలో జ్వరాలు రావడానికి వైరస్, బ్యాక్టీరియా, ఈగలు, దోమలు, కీటకాలు కారణమవుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా, మెదడువాపు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంట్లో వాటర్ ట్యాంకులు, సంపులు, కుండలు, ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా ప్రతి 2-3 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ఓంప్రకాష్, మండల ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, జిల్లా ఏఎల్ఓ గంధం రాజు, గోపాల్ రెడ్డి, లక్ష్మణ్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో దారుణం: చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మార్పీఎస్, ఎమ్ఎంఎస్ నాయకులు**

**- బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం: వీఎస్ రాజు మాదిగ, పెద్ద గీత**



**రామచంద్రపురం, ఆగస్టు 18**
సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పట్టణంలోని మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఇటీవల చోటుచేసుకున్న అమానుష ఘటనపై ఎమ్మార్పీఎస్, ఎమ్ఎంఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ వీఎస్ రాజు మాదిగ, ఎమ్ఎంఎస్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు పెద్ద గీత ఆధ్వర్యంలో నాయకుల బృందం గురువారం ఆలయాన్ని సందర్శించి ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. అనంతరం స్థానికులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తాము ఘటనా స్థలాన్ని పరిశీలించామని, తదుపరి వివరాల కోసం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించినట్లు తెలిపారు. పవిత్రమైన ఆలయంలో విధులు నిర్వహిస్తూ, తన మనవరాలి వయసున్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గానికి చెందిన అమాయక చిన్నారిపై పూజారి లైంగిక దాడికి పాల్పడటం అత్యంత నీచమైన, అమానుష చర్య అని వారు తీవ్రంగా ఖండించారు.నిందితుడిపై చట్టప్రకారం అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని, బాధిత బాలికకు తగిన న్యాయం జరిగే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. సమాజం తల దించుకునే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధి కారులు బాధ్యులపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, ప్రవీణ్, రమే ష్, బందేల రవికుమార్, కృష్ణ, యేసయ్యలతో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అపరమేధావి డా.జి. దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.

**ఖమ్మం/ఆగస్ట్18/**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లో మంగళవారం నాడు అపర మేధావి డా. దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అపరమేధావి డా. దివ్యమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్యమూర్తి మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ గొప్పతనాన్ని తెలియజేశారు, బహుజన ధీరత్వానికి ప్రతీక పాపన్న గౌడ్ అని, పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన వ్యక్తి అని, ప్రజలందరినీ సమానత్వం చేయడం కోసం పోరాటం చేసిన వ్యక్తి అని, కుల మత వివక్షతలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ సమ సమాజ స్థాపనకు బాటలు వేశారని ,నేటి సమాజం సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలను నెరవేర్చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమానుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, కందర బోయిన భాను, రామకృష్ణ గౌడ్, మైసా ఉపేందర్, భారతమ్మ, నీలమ్మ, శోభ, రోహిత్, పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఘనంగా జయంతి

**మూడు చింతలపల్లి,(ఆగస్టు 18) :-**
మూడు చింతలపల్లి మున్సిపల్ చౌరస్తా వద్ద
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని మూడు చింతలపల్లి స్థానిక కౌన్సిలర్ ర్యాకల నీరజ్ గౌడ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ జాము రవి, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండ్లపల్లి మల్లేష్ గౌడ్ హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు చైర్మన్ జామురవి, నీరజ్ గౌడ్ లు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక సమానత్వం,అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొనీ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..